రవణమ్మ మొగుణ్ణి కొట్టింది! [illegible] [illegible] పడింది.

కొద్ది నిమిషాలలోనే ఈ విశేష వార్త ఆ గ్రామంలో ఉన్న చాలామందికి తెలిసిపోయింది.

"ఎంత దారుణం!" అని అనుకున్నారు చాలామంది.

అంతకుముందు రవణమ్మ మొగుడు సుందరయ్య రవణమ్మను చాలాసార్లు కొట్టేడు.

కాని, "ఎంత దారుణం!" అని ఎవరూ అనుకోలేదు.

కిందటి కెవరో మొగుణ్ణి కొట్టి మొగసాల ఎక్కిందిట! . . . రవణమ్మ మొగసాల ఎక్కలేదు పుట్టింటికి పారిపోయింది.





ఆమె పుట్టిల్లు ఆ ఊళ్లో లేదు. మరో ఊళ్లో ఉంది. ఆ మరో ఊరు అక్కడికి మూడు మైళ్ల దూరంలో ఉంది.

బాగా అలిసిపోయి వచ్చిన రవణమ్మను చూసి ఆశ్చర్యపోయేడు ఆమె తండ్రి రాఘవయ్య.

నిర్ఘాంతపోయింది తల్లి సీతమ్మ.

జరిగిన సంగతంతా వివరంగా చెప్పింది రవణమ్మ!

"మంచిపని చేశావు!" ప్రశంసించిం దామె తల్లి.

"ఎదవపని చేసినావు!" అభిశంసించే డామె తండ్రి.

"ఇందులో మన పిల్ల చేసిన ఎదవపనేముంది అంట?. . . గొడ్డుమ బాదినట్టుగా రోజా [illegible]

బాదుతూ ఉంటే ఎవుర్తయినా ఎంతకని బరిత్తాది?... ప్రానం సాలొచ్చి కొట్టేంది!.. ఇందులో తప్పేటుంది అని?... ఇంతకీ మన పిలే ఏదో పెద్ద తప్పుపని సేసినట్టు మద్య నువ్వూరికే ఇదయిపోతున్నావేటి?" కూతుర్ని వెనకేసుకొచ్చింది సీతమ్మ.

"ఇప్పుడు మన అల్లుడు డాకటేరు సెరిటిపికేటు తీసుకొని కేసెడితే ఏటవుద్దో తెలుసా?" కూతుర్ని వెనకేసుకొస్తే ముందుముందు చాలా చిక్కుల్లో పడవలిసి ఉంటుందేమోనని రాఘవయ్య భయం.

"ఏటవుద్ది?... ఏటీ అవదు!... పీక పిసికి సంపెయ్యాలనే ఉద్దేశంతో ఆడు మీద కొత్తూంటే, పానం కాపాడుకోడానికి పక్కనే ఉన్న ఆరిన కొరకం చట్టుకొని ఆడి బుఱ్ఱమీద బడీమని కొట్టి, గబుక్కున వంటింట్లోంచి బయటికి వచ్చేసి, బయట గొళ్లెం పెట్టేసి,పుట్టింటికి పరిగెట్టు కొచ్చేయడమూ ఓ నేరమే?... ఇది నేరమని ఏ జెడిజీ సెపతాడో నానూ సూత్తాను!" అంది సీతమ్మ.

"ఇలాపింటి ఇసయాలలో ఆడా మొగా కోర్టు కెక్కడం మంచిది కాదే!... నా మాటినే!" భార్యకు నచ్చజెప్పబోయేడు రాఘవయ్య.

"ఏటినడం నా మొకం!... ఇంతకీ నువ్వనేదేటే అని?... తప్పయిపోనాది చమించని ఆడి కాళ్లమీద పడి బతిమాలుకొని పిల్లని ఆ రాచ్చసుడి కాడికి పంపెయ్యాలంటావు. అంతేనా?... దెబ్బతిన్న పులిలా గుంటా డా డిప్పుడు! ఇలాపింటప్పుడు ఆడికాడికి పిల్లను పంపుతే పానాలతో ఉంచుతాడంటావా?... నా బొందిలో పానముండగా పిల్లను ఆడికాడికి మరి పంపను. అంతే!" అని తన తిరుగులేని నిశ్చయాన్ని అసందిగ్ధంగా తెలియజేసింది సీతమ్మ.

"ఇంతకీ దాని కర్మ ఎలాగుంటే అలాగే జరుగుద్ది. నువ్వూ నానూ సేసేదేముందిలే!" ఇక చేసేదేమీ లేదను కున్నప్పుడు మనిషి చేతకానితనంలోంచి ఈ రకమైన వేదాంతం ఉత్పన్నమవుతూంటుంది కాబోలు.

"సాల్లే మహా సెప్పొచ్చినావు మెట్టేదాంతం!. అసలింతకీ నీ మొగబుద్ధి పోనిచ్చుకున్నావు కాదు. మొగుడు పెళ్లాన్ని కొట్టొచ్చూ?... కాని పెళ్లాం మొగుణ్ణి కొట్టకూడదూ?... ఏటయ్యా ఈ దరమం?... ఎవుడు సెప్పిన ఎదవ దరమమయ్యా ఇది?" కలబడింది సీతమ్మ.

రోషంతో రుసరుసలాడుతున్న భార్యకు సమాధానం చెప్పడానికి సంకోచించేడు రాఘవయ్య. వెళ్లిపోయే దక్కుడనించి!

కూతురి తలమీద గోముగా నిమురుతూ, "భగవంతుడి దయవల్ల గండం గడిసి బయటపడి నావమ్మా!... నాను బతికుండగా నీ కిక ఏ భయమూ నేదనుకో!... ఆ ఎదవన్నర ఎదవతో తెగతెంపులు సేసేసి నీకు మరో పెళ్లి సేసేత్తాను. భయపడకు!" అని ధైర్యం చెప్పింది సీతమ్మ.

కాని ముందుముందు ఏమనర్థం సంభవిస్తుందోనని రవణమ్మకు చాలా భయంగానే ఉంది.

కాస్త అక్షరజ్ఞానంగల యువతి రవణమ్మ. స్వయంగా కొన్ని పతివ్రతల కథలు చదివింది. కొన్ని విన్నాది. సినీమాల ద్వారాకూడా కొంత పరిజ్ఞానాన్ని సంపాదించింది. కాని ఇందువల్ల ఆమె చెప్పుకోదగినంత అధికంగా

*దోషం మగవానిది కావచ్చు. అతని ఇల్లాలిది కావచ్చు. మగవాడు తన దోషం కప్పిపుచ్చుకుని ఇల్లాలినే దూషిస్తాడు, రాచి రంపాన పెడతాడు. ఆమె ఎదురుతిరిగితే, మతి చలించి, పిచ్చివా డౌతాడు. నిజంగా పిచ్చివాడు కాకపోయినా, పదుగురికోసం పిచ్చివాడైనట్లు నటిస్తాడు. ఆ పిచ్చి కుదరడానికి ఒక్కటే మందు ఉంది. అది అతని భార్య దగ్గరే ఉంటుంది.*

ప్రభావితురాలు కాలేదు. అవన్నీ యథార్థగాథలు కావని, స్వార్థపరులైన పురుషులచే అవన్నీ కల్పించబడ్డాయని ఆమె ఉద్దేశ్యం!

ఎప్పుడో కొన్ని వందల సంవత్సరాల కిందట నాటి సాంఘికపరిస్థితుల కనుగుణంగా రూపొందించబడిన

# పిచ్చి ప్రేమ

పాతివ్రత్యధర్మాలు నేటి సాంఘిక పరిస్థితులకు నప్పవని ఆమె అభిప్రాయం.

ధర్మాలు, న్యాయసూత్రాలు, నీతినియమాలు కాలానుగుణంగా సంస్కరింపబడాలనే అభిప్రాయం అయిదవ క్లాసు వరకూ మాత్రమే చదువుకున్న రవణమ్మకు కలిగింది అంటే ఇది కేవలం కాలానుగుణంగా గ్రహించిన అనుభవపూర్వకమైన జ్ఞానమనే అనుకోవాలి మరి!

అయితే ఆమెకు ఏ విషయంలోను చెప్పుకోదగినంత పరిజ్ఞానం లేకపోవడంవల్ల, ఏ విషయంమీద ఓ నిశ్చితమైన అభిప్రాయమేదీ లేదు.

మొగుణ్ణి కొట్టడం పాపమేమో ననే భీతి ఆమెకు లోలోన కొంచెం ఉంది. అయినా బయటకు మాత్రం చాలా గంభీరంగానే ఉంది!

యథార్థానికి సుందరయ్యతో పూర్తిగా తెగతెంపులు చేసుకోవాలనే ఉద్దేశ్యం రవణమ్మకు లేదు!

## ఆకుండి నారాయణమూర్తి

పేరుకు తగ్గట్టు సుందరయ్య సుందరుడే!

రవణమ్మ అంటే అతనికి ప్రేమ లేకపోలేదు. వచ్చిన చిక్కేమిటి అంటే ఆ ప్రేమను ఎలా వ్యక్తపరచాలో అతనికి తెలీదు. ఇందుకొక హేతువుంది. పెళ్లికాకముందునుంచీ సుందరయ్య వ్యభిచరించడాని కలవాటు పడ్డాడు!... అదే కాముకదృష్టితో భార్యను కూడా చూస్తూండడంవల్ల ఓ ప్రేమస్వరూపిణిగా ఆమె అతని కగుపించలేదు!

వ్యభిచారిణుల లాగా అలంకరించుకోమని, వాళ్లలాగే తన కామోద్రేకాన్ని బాగా రెచ్చగొట్టేటట్లు ప్రవర్తించ మని భార్యను బలవంత పెట్టేవాడు. ఆమె అందు కిష్టపడేది కాదు. కోపం వచ్చేది. కొట్టేవాడు!

సాధారణంగా ఇలాంటి విషయాలకే తరుచుగా వాళ్ల మధ్య తగువులు వస్తూండేవి!

ఎప్పుడైనా భర్త రాత్రివేళ ఇంటికి రావడం ఆలస్యమైతే పైనెక్కడో సరసం భోంచేసి వచ్చి ఉంటాడనే అనుమానంతో ఆ రాత్రి మరి మొగుణ్ణి దగ్గిరికి చేరనిచ్చేది కాదు రవణమ్మ. ఆ కోపంతో ఏదో ఓ మిష పెట్టి ఆమెను తెగ బాదేవాడు.

దెబ్బలు తినడానికైనా ఒప్పుకొనేది గాని అలాంటి సందర్భాలలో భర్త కాముకత తీర్చడానికి ఒప్పుకొనేది కా దామె.

భోజనం మానేసి కనీసం మూడు నాలుగు రోజు లైనా ఉండగలడు సుందరయ్య. కాని స్త్రీసంపర్కం లేకుండా ఒక్క రోజుకూడా ఉండలేడు!... ఇదీ అతనిలోని బలహీనత!

ఆనాళ రాత్రి పన్నెండు గంటలు దాటేక ఇంటికి వచ్చేడు సుందరయ్య.

ఏ ముండ ఇంట్లోనో అంతసేపు గడిపివచ్చి ఉంటాడని రవణమ్మ అనుమానం.

నిజానికతను ఆ రాత్రి ఏ ముండ ఇంటికీ వెళ్లలేదు. జంగాలవీథిలో హరికథ ఎవరో దాసు చెపుతూంటే వెళ్లి విని వచ్చేడు.

నిజం చెప్పేడు సుందరయ్య.

కాని మొగుడి మాటల్ని విశ్వసించలేదు రవణమ్మ. ఆ రాత్రి మరి గది తలుపులు తియ్యలేదు!...

ఆ మరునాటి ఉదయం రవణమ్మ వంటింట్లో వండుతూంటే అక్కడి కెళ్లేడు, ఆమెను చావగొట్టా లనే ఉద్దేశ్యంతో.

మరి ఏదో ఒక మిష ఉండాలి కదా?...

"వంటయిందా?" కలహాన్ని ఆహ్వానించేటట్లు ధ్వనించింది సుందరయ్య కంఠం.

"లేదు!" చాలా సౌమ్యంగా సమాధానం ఇచ్చింది రవణమ్మ.

"ఏం?... ఎంచేతివాళ ఇంత ఆలస్యమయింది?"

"లేవడం ఆలస్యమయింది గనక?"

"లేవడం ఎందు కాలస్యమయింది?"

"గుభీ దభీమని నిన్న రాత్రి మీరు తలుపు తెగ బాది నా నిద్దరంతా చెడగొట్టేశారు గనక!" ఏదో ప్రళయం రానున్నదని గ్రహించింది రవణమ్మ. ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండడంవల్లే ఇంత పెడసరంగా సమాధానమిచ్చింది.

సుందరయ్యకు బాగా కోపం వచ్చింది. పళ్లు పట పట కొరుకుతూ, "నిన్న రాత్రి తలుపు బాదేను.

ఇప్పుడు నిన్ను బాదదలుచుకున్నాను!" అంటూ ఆమెను కొట్టడాని కుద్యుక్తుడయ్యేడు.

"మీ చేతులలో చావడానికి నే నిప్పుడు సిద్ధంగా లేను!" అంటూ పక్కనే ఉన్న ఓ ఆరిన కొరకంచు తీసుకొని అతని బుఱ్ఱమీద ఛడీమని కొట్టి, ఇంకా అక్కడ ఉంటే తనను చంపేస్తాడేమోననే భయంతో గబుక్కున వంటింటిలోంచి బయటికి వచ్చేసి, బయట గొళ్లెం పెట్టేసి, మరీ వెనక్కి చూడకుండా పుట్టింటికి పరుగెట్టి పారిపోయింది.

ఇదీ జరిగిన సంఘటన!

ఇకముందు తన భర్త ఏం చేస్తాడా అని ఆలోచించ సాగింది రవణమ్మ.

తన మీద క్రిమినల్ కేసు పెట్టవచ్చు.

విడాకులిచ్చెయ్యవచ్చు.

లేదా సమయం చూసి తనను చంపెయ్యవచ్చు.

ఏమైనా చెయ్యొచ్చు!. . .

తనను చంపేస్తాడేమోనని ఆమె భయం!

* * *

ఆ ఊళ్లో వాళ్లు కొందరు సుందరయ్యను బాగా రెచ్చగొట్టేరు!

"చీమూ నెత్తురూ లేదా?"

"సిగ్గూ ఎగ్గూ లేదా?"

"పెళ్లాంచేత దెబ్బలు తిన్న నువ్వూ ఓ మొగాడివే?"

"ఇంకా ఆలోచనేటి?. . . డాకేటరు సర్టిఫికేటు తీసుకొని కేసెట్టేయ్."

"ఇంకొంచెం గట్టిగా తగిలితే సచ్చేపోదువు.నీ అదృష్టం బాగుండి బతికేవు!"

"ఆ ముండ నింకా ఏ మొగం పెట్టుకొని ఏలుకుంటావ్? ఒగ్గేయ్!. . . పగ తీర్చుకో."

ఈ రకంగా ఎవరికి తోచినట్లు వాళ్లు తలో మాటా అని సుందరయ్యను బాగా రెచ్చగొట్టేరు.

ఇక రవణమ్మను ఏదో ఒక విధంగా తను శిక్షించక పోతే ఊళ్లోవాళ్లు తనను బ్రతకనివ్వ రనిపించింది సుందరయ్యకు.

ఆమె నెలా శిక్షించడమా అనే ఆలోచనలో పడ్డాడు!

రవణమ్మతో పూర్తిగా తెగతెంపులు చేసుకోడాని కతనికి ఇష్టం లేదు. ఆమెతో తెగతెంపులు చేసుకుంటే మళ్లీ అంతటి అందమయినది తనకు భార్యగా లభ్యమవ దేమోనని అతని అనుమానం.. . . తనో వ్యభిచారి అన్న విషయం తెలిస్తే తనను పెళ్లాడడాని కసలు ఎవర్తీ ఇష్టపడకపోవచ్చు. ఒకవేళ ఎవర్తయినా తనెటువంటి వాడో తెలియక పెళ్లాడినా, తనొక వ్యభిచారి అన్న సంగతి తెలిసేక మరి సహించదు!. . . మళ్లీ కథ మామూలే!

కొంచెంసే పాలోచించి చాలామంది ఆడవాళ్లకంటే తన భార్య రవణమ్మ కాస్త మంచిదేమోనని అను కున్నాడు.

తనలో దోషం ఉంచుకొని దానిని అన్యాయంగా అనేకసార్లు కొట్టేడు తను. అయినా సహించిం దది! తన దౌర్జన్యం మరీ మితిమీరిపోవడంవల్ల ఆమెలో సహనశక్తి నశించింది. ఎదురుతిరిగింది. తనను కొట్టింది!. . . ఇందులో ఆమె దోషం తప్పుతో దగినంత అధికంగా లేదేమో ననిపించింది సుందరయ్యకు.

కాని అతని ఆత్మీయుల కలా అనిపించలేదు. దోష మంతా ఆమెదేనని వాళ్ల అభిప్రాయం. ఆమెను కోర్టు కెక్కించి ఆమెతో పూర్తిగా తెగతెంపులు చేసుకుంటేనే వాళ్లకు సంతృప్తి. ఆ సంగతి గ్రహించేడు సుందరయ్య. తన కిష్టం లేకపోయినా తన ఆత్మీయులను సంతృప్తిపరచేటందుకై, "దానికీ నాకూ ఇక చెల్లు!. . . ఇక దాన్ని ఏలుకోను. ఎప్పుడైతే నా కం టది పడిందంటే ఇక దాని పనయిపోయిందను కోండి" అని అన్నాడు సుందరయ్య.

"అదీ మొగాడి లచ్చనం!" అని మెచ్చుకున్నారు రెచ్చగొట్టినవాళ్లు.

* * *

బుఱ్ఱపై తగిలిన దెబ్బవల్ల పిచ్చెత్తిపోయేడో లేక భార్యతో సంభవించిన ఎడబాటువల్ల పిచ్చెత్తిపోయేడో



నిశ్చయంగా చెప్పడం కష్టమే అయినప్పటికీ, ఆ ఊళ్లో వాళ్లు మాత్రం బుఱ్ఱపైని తగిలిన దెబ్బవల్లే సుందరయ్య పిచ్చెత్తిపోయేడని తీర్మానించేరు.

ఇక ఎంతమాత్రం ఉపేక్షించకూడదని, తక్షణం కేసుపెట్టి ఆమెను కోర్టు కెక్కించి తగిన విధంగా పగ సాధించాలని సుందరయ్య ఆత్మీయులలో కొందరు నిశ్చయించి లాయరుతో సంప్రదించేటందుకై పట్నానికి వెళ్లేరవాళ!

తమాషా ఏమిటే అంటే, ఎంత ఖర్చయినా సరే కేసుపెట్టి ఆమెను రచ్చకెక్కించి పగ సాధించాలనే ఉద్దేశ్యాని కిచ్చినంత ప్రాముఖ్యాన్ని, ఎంత ఖర్చయినా సరే భరించి సుందరయ్యకు సంప్రాప్తించిన పిచ్చి బాగుచేయించాలనే ఉద్దేశ్యానికి అతని ఆత్మీయు లెవ్వరు తగినంత ప్రాముఖ్యం ఇవ్వలేదు!

ఇంకో తమాషా ఏమిటే అంటే ఈ కేసు విషయంలో లాయర్ని సలహా వేసేటందుకై అతని ఆత్మీయులు పట్నానికి వెళ్లిన సమయంలో సుందరయ్య ఏడుస్తూ మామగారింటికి వెళ్లిపోయేడు!

పిచ్చిన పిచ్చిఅల్లుణ్ణి తర్మిగరేయాలనుకుందిసీతమ్మ.

కాని రవణమ్మ అందుకు ఒప్పుకోలేదు. తన భర్త తన కోసమే ఇలా పిచ్చివాడయిపోయేడేమోనని ఆమె అనుమానం!. . . తనెంతో మహా పాపం చేసినదానిలా ఆమె బాధపడసాగింది. తనకేసి పిచ్చిగా, ఆశగా చూస్తున్న భర్తనేపు చూసేసరికి ఆమె నేత్రాలు అశ్రుపూరితాలయ్యేయి. ముఖాన్ని విరక్తాంగుతో దాచుకొని మౌనంగా విలపించసాగింది.

"అళ్లు కేసెడతారనే భయంతో ముందుజాగ్రత్త కోసం పిచ్చాడైన అల్లుణ్ణి మనం పోషించేసి తీసుకు వచ్చి మనింట్లో దాచేసుకున్నామని అళ్లు అనుమా నిస్తారు. ఎందుకొచ్చిన గొడవిది!. . . ఇంకే మర్చిక ఈ పిచ్చోడితో ఎలాగా కాపరం సెయ్యలేవు. సంతింటోస్తె సరి!" వయసు లేకపోయినా అనుభవజ్ఞానమున్న మనిషి రామయ్య. అందుకే ఈ రకంగా తన అభిప్రాయాన్ని వెలిబుచ్చేడు.

రవణమ్మకి ఆ మాట చెవి కెక్కలేదు. భర్త పాదాలను పట్టుకొని తన కన్నీటితో వాటిని ప్రక్షాళనం చేస్తూ "నా వల్ల పిచ్చివారయినారు నేనే కారణరాల్ని. నేను మహా పాపిష్ఠురాల్ని!" అంటూ ఏడ్వసాగింది.

సుందరయ్య పిచ్చిగా నవ్వేడు.

"మీ రలా నవ్వకండి. నాకు భయం వేస్తోంది! ఇకెప్పుడూ మిమ్మల్ని విడిచిపెట్టి నే నెక్కడికీ పోను. ఇటుపైని మీరు నన్నేం చేసినా సంతోషంతో భరిస్తాను. నన్ను క్షమించండి!" అంది రవణమ్మ ఏడుస్తూ.

సుందరయ్యకుమాటా పిచ్చి కుదిరింది! ★